క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


బాధితుడికి చెక్కు అందజేస్తున్న వంశీకృష్ణ

చీపురుపల్లి: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అండగా నిలుస్తోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ అన్నారు. విజయనగరానికి చెందిన కరిమజ్జి వినయ్‌కు రూ.65 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక ఎంపీ కార్యాలయంలో బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారి వివరాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరిన కొద్దిరోజుల్లోనే ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు.

నోటు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

చీపురుపల్లిరూరల్ (గరివిడి): గరివిడిలోని రామేశ్వరకాలనీ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు విజయనగరం మదర్ థెరీసాసేవా సంఘం, బ్లడ్ డోనర్స్‌క్లబ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు బుధవారం పంపిణీ చేశారు. మదర్ థెరీసా సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ పేదవిద్యార్థుల చదువుకు తమవంతు సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఆసంఘం అధ్యక్షుడు త్యాడ ప్రసాద్‌పట్నాయిక్, శిక్షకరణ సంఘం ప్రతినిధులు వాండ్రంగి వెంకటేష్, పి.శంకరరావు, సతీష్, గోవిందరావు, హెచ్‌ఎం సుజాత, ఉపాధ్యాయిని సంతోషి లక్ష్మి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు


చీపురుపల్లిలో తనిఖీలు చేస్తున్న సీఎస్‌డీటీ రామారావు


చీపురుపల్లి/ మెరకముడిదాం: చీపురుపల్లిలో అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, మెరకముడిదాం మండలం గర్భాంలోని పెట్రోల్ బంక్‌లో సీఎస్‌డీటీ పిన్నింటి రామారావు బుధవారం తనిఖీలు చేశారు. బంకుల్లో చమురు నిల్వలు, తూనికల పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

నేత్రదానం


నేత్రదానం చేసిన రమేష్(ఫైల్)

కొత్తవలస: మండల కేంద్రానికి చెందిన పూసర్ల రమేష్ (56) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. సామాజిక కార్యకర్త, న్యాయవాది విన్న కోటి రాజేష్, కొత్తవలస మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ పూసర్ల రఘు మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించారు. మరణానంతరం నేత్రాలు మట్టి లో కలిసిపోకుండా నేత్రదానం చేయడం వల్ల వేరొకరి చూపును ప్రసాదించిన వారవుతారని వారు చెప్పారు. దీంతో మృతుడు భార్య వెంకటలక్ష్మి, కుమారుడు సతీష్ నేత్రదానానికి అంగీకరించారు. విశాఖపట్నానికి చెందిన మోహిషిన్ ఐ బ్యాంక్‌కు సమాచారం ఇవ్వడంలో సిబ్బంది వచ్చి మృతుడి నుంచి కార్నియాను సేకరించారు.

ఉత్తమ సేవలకు తగిన గుర్తింపు


రామారావు దంపతులను సత్కరిస్తున్న విజయనగరం, అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్లు

చీపురుపల్లి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించే ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని తపాలాశాఖ అనకాపల్లి డివిజన్ సూపరింటెండెంట్ జనపాల ప్రసాద్‌బాబు, విజయనగరం డివి జిన్ సూపరింటెండెంట్ ఎస్.వి.ఎ.ఎస్.ఎస్.రాజు అన్నారు. స్థానిక తపాలాశాఖ కార్యాలయ సబ్ పోస్ట్ మాస్టర్ బొత్స రామారావు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా రామారావు దంపతులను పోస్టల్‌సిబ్బంది ఘనంగా సత్కరించారు. స్థానిక పోస్టల్ ఇన్‌స్పెక్టర్ టి.గౌతంకుమార్, విజయనగరం వెస్ట్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సకల సేవలూ ప్రజల చెంతకే..

- విలేజ్ క్లినిక్, ఆర్బీకే భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య


'గడప గడపకు మన ప్రభుత్వం'లో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


కుమరాంలో ఆర్బీకే భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, తదితరులు

జామి: ప్రభుత్వ పరమైన సకల సేవలూ ప్రజల చెంతకే అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకే), వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని కుమరాం గ్రామంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, ఆర్బీకే నూతన భవనాలను ఎమ్మెల్యే బుధవా రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నచిన్న ఆరోగ్యసమస్యలు వచ్చిన వారు పట్టణాలకు వెళ్లాల్సిన పని లేకుండా గ్రామంలోనే వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో వైద్యసేవలు లభిస్తున్నాయన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తోందన్నారు. ప్రభుత్వ వైద్యాధికారులు నేరుగా ఇళ్లకు వచ్చి వైద్యసేవలందిస్తున్నారని చెప్పారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు, పథకాలు ఇంటి ముంగిటకే అందుతున్నాయన్నారు. ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తున్నామని, పంట కొనుగోలు కూడా చేపడుతున్నామని చెప్పారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం

ప్రజాసంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. కుమరాం గ్రామంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా, ఒక్క రూపాయి అవినీతి లేకుండా అర్హులకు పథకాలు అందిస్తున్నామన్నారు. పై కార్యక్రమాల్లో ఎంపీడీఓ సతీష్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఏఓ కిరణ్‌కుమార్,అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి కె.వి.ఎస్.పద్మావతి, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, స్థానిక సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ కంది పద్మావతి, ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాలనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ శీరెడ్డి చందునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట మధుసూదనరావు, పిన్నింటి రవికుమార్, కంది నర్సింగరావు, ఫణిబాబు, పిన్నింటి అప్పలనాయుడు, ఎస్.రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పిడిది రామకృష్ణ, సింగారపు అప్పలరాజు, ఎన్నింటి శేషు, విజినిగిరి, ఎం.కె.వలస, అట్టాడ,అన్నంరాజుపేట తదితర గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమం


లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. జాకేరు సచివాల యం పరిధి కరకవలస గ్రామంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు.కరకవలస పంచాయతీలోని మారిక గ్రామానికి చెందిన గిరిజనులు తమ గ్రామానికి రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని ఎమ్మెల్యేను కోరారు. వర్షాకాలం పూర్తికాగానే పను లు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్. అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, సర్పంచ్ పాతబోయిన పెంటమ్మ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, ఎంపీటీసీ టి.వి.రమణ, సర్పంచ్ గంగరాజు, నాయకులు ఏ.సత్యనారాయణ, బాలబాబు, దుల్ల అప్పన్న, ఎం.అర్జునరావు, త్రినాథ్, చిన్నంనాయుడు పాల్గొన్నా రు.

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు


బొండపల్లి: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


జామి: చందన అలంకరణలో వేంటేశ్వరస్వామి

బొండపల్లి: అధిక శ్రావణ బహుళ పాడ్యమిని పురస్కరించుకుని దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ భక్తులతో కుంకుమ పూజలు చేయించారు.

వేంకటేశ్వరస్వామికి చందన అలంకరణ

జామి: భీమసింగి కల్యాణవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు కె.వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి బుధవారం చందన అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

జాతీయ పతాక రూపకర్తకు నివాళి


శృంగవరపుకోట: పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు


చీపురుపల్లి: చీపురుపల్లిలో జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న యువకులు, ఆశయ రమణ

శృంగవరపుకోట: భారత జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని సంతగవిరమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి హెచ్‌ఎం కె.బంగారునాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యా యులు కె.శ్రీరామ్మూర్తి, ఎస్.ఈశ్వరరావు, జి.వెంకటరావు, ఎస్.శ్రీనివాసరావు, డి.నాగేశ్వరరావు, ఎల్.వెంకటరావు పాల్గొన్నారు.

ఆశయ ఆధ్వర్యంలో..

చీపురుపల్లి: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని ఆశయ యూత్ ఆధ్వర్యంలో స్థానిక జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, జాతీయ జెండాలను ప్రదర్శించారు. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, యువత పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ 93 శాతం పూర్తి


వేపాడ: విశాఖపట్నంలోని ఓఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శివ

బొండపల్లి: మండల వ్యాప్తంగా ఆగస్టు నెలకు సంబంధించిన సామాజిక పింఛన్ల పంపిణీ రెండో రోజు బుధవారం నాటికి 93 శాతం పూర్తయిందని ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలో వివిధ కేటగిరీలకు చెందిన పింఛన్‌దారులు 7,901 మంది ఉన్నారని, వీరిలో 7,336 మందికి వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్ డబ్బులు అందజేశారని చెప్పారు.

ఆస్పత్రులకు వెళ్లి పింఛన్ అందజేత

గంట్యాడ: మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన వృద్ధుడు తగరంపూడి పైడిరాజు కొద్ది రోజులుగా ఊపరితిత్తుల సమస్యతో విజయనగరంలోని ప్రభు త్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకి ఆగస్టు నెల పింఛన్ డబ్బులను గ్రామ వలంటీర్లు మూకల అలేఖ్య, బూమిరెడ్డి పద్మ బుధవారం ఆస్పత్రికి వెళ్లి అందజేశారు.

వేపాడ: మండలంలో బానాది గ్రామానికి చెందిన వృద్ధురాలు గుమ్మడి లక్ష్మణమ్మకు ప్రమాదంలో కాలు విరిగి విశాఖపట్నంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమెకు గ్రామవలంటీర్ పొట్నూరు శివ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ డబ్బులు అందజేశారు.

ఎం.లింగాలవలసలో వైద్యశిబిరం

దత్తిరాజేరు: ఎం.లింగాలవలసలో అయిదుగురికి డయేరియా లక్షణాలు కనిపించడంతో గ్రామంలో దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆనంద్‌కుమార్ ఆధ్వ ర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారితో పాటు పలువురు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అంద జేశారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యజాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి గ్రామస్తులకు సూచించారు.

సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

మెరకముడిదాం: యువత సత్ప్రవర్తనతో పాటూ సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని బ్రహ్మకుమారీ హేమలత సూచించారు. సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెదమంత్రిపేట ఎం.ఎస్.ఆర్ కళాశాలలో బుధవారం వై-20 సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.

గర్భిణులు, బాలింతల ఆరోగ్యమే లక్ష్యంగా...


చీపురుపల్లి: చీపురుపల్లిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


శృంగవరపుకోట: మండల పరిషత్ కార్యాలయంలో బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు


లక్కవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణికి వైఎస్సార్ పోషణ కిట్లను అందజేస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు


వేపాడ: ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందచేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు


చీపురుపల్లిరూరల్: గరివిడిలో పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రమీల


గంట్యాడ: పెదవేమలిలో గర్భిణులకు కిట్లు అందజేస్తున్న ఎంపీటీసీ భవాని


గుర్ల: చింతపల్లిపేటలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న సర్పంచ్ శ్రీదేవి


మెరకముడిదాం: గర్భాంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న నాయకుడు వేణుగోపాలరావు


గజపతినగరం రూరల్: రంగుపురంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మణ, తదితరులు


గజపతినగరం: పురిటిపెంటలో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ రేగలత

గర్భిణులు, బాలింతల ఆరోగ్యమే లక్ష్యంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు అన్నారు. టేక్ హోమ్ రేషన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు బాలింతలకు మండల పరిషత్ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ప్రజాప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. ఇదివరకు గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనం అందించేవారు. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లకుండా ఇళ్లకే నేరుగా సరుకులు అందజేయ నున్నామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ప్రతి గర్భిణీ, బాలింతకు నెలకు 3 కిలోల బియ్యం, కిలో కంది పప్పు, అరలీటర్ వంట నూనె, 250 గ్రాముల బెల్లం, 2 కిలోల రాగిపిండి, 250 గ్రాముల వేరుశెనగ చిక్కీ, 250 గ్రాముల డ్రై డేట్స్, కిలో అటుకుల్లు, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు ప్రతి నెలా అందజేయనున్నట్లు చెప్పారు. ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్

ఎక్కడైనా చర్చకు సిద్ధం

- టీడీపీ నేతలకు వైఎస్సార్‌సీపీ నాయకుల సవాల్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గరివిడిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి/ చీపురుపల్లిరూరల్(గరివిడి): చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధి మంత్రి బొత్స సత్యనారాయణ హయాంలోనే జరిగిందని, దీనిపై ఎక్కడైనా టీడీపీ నాయకులతో చర్చకు తాము సిద్ధమేనని చీపురుపల్లి, గరివిడి మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చీపురుపల్లి, గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయాల్లో బుధవారం వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు కరిమజ్జి శ్రీనివాసరావు, బెల్లాన త్రినాథరావు, మీసాల రమణ, పనస అప్పారావు, మీసాల ఈశ్వరరావు, గొర్లె లక్ష్మణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు,యడ్ల అప్పారావు,ఎలకల అప్పలనాయుడు మాట్లాడారు. టీడీపీ నాయకురాలు, మాజీ మంత్రి కిమిడి మృణాళిని దత్తత తీసుకున్న కర్లాం గ్రామంలో, లేదంటే గరివిడి మాజీ ఎంపీపీ, ఆ పార్టీ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పైల బలరాం గ్రామం కాపుశంభాంలో, లేదా చీపురుపల్లి మూడు రోడ్ల జంక్షన్‌లోనైనా బహిరంగ చర్చకు టీడీపీ నాయకులు రావాలని సవాల్ విసిరారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు తాము కోరితే.. టీడీపీ నాయకులు దానికి సమాధానం చెప్పకుండా తాగుబోతులు మాదిరిగా మతిస్థిమితం కోల్పోయి బూతులు మాట్లాడడం దారుణమన్నారు. ఎక్కడైనా పూర్తి ఆధారాలతో సహా చర్చకు తాము వస్తామని, టీడీపీ నేతలు కూడా ఆధారాలతో రావాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో ఇందిరమ్మ సుజలధార పథకంలో భాగంగా మొదట విడతలో రూ.84 కోట్లు, రెండో విడతలో రూ.120 కోట్లతో ప్రతీ గ్రామంలో వాటర్ ట్యాంకులు నిర్మించి తాగునీటిని అందించిన ఘనత మంత్రి బొత్సకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా గరివిడి మండలంలో రూ.26 కోట్లతో ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు పనులు చేపడుతున్నామన్నారు. గరివిడి మండలంలో రూ.15 కోట్లతో 62 పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్‌లో బొత్స మంత్రిగా ఉన్నప్పుడు గరివిడి నుంచి గర్భాం జంక్షన్ మీదుగా బిల్లలవలస,వెదుళ్లవలస గ్రామం వరకు తారురోడ్డు నిర్మించారని, ఈ రోడ్డు పాడైతే టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్యాచ్‌వర్క్ కూడా చేయలేకపోయారన్నారు. ప్రస్తుతం రోడ్డు పునరుద్ధరణకు ప్రధానమంత్రి సడక్ నిధులు సుమారు రూ.8కోట్లు వచ్చేలా బొత్స కృషి చేసి జీఓ తెచ్చారన్నారు. ఆకులపేట -గర్భాం రోడ్డు పనులకు రూ.2.20 కోట్లతో టెండర్ పూర్తయిందని చెప్పారు. చీపురుపల్లి రెవెన్యూ డివిజన్‌పై మాట్లాడటానికి టీడీపీ వాళ్లకి సిగ్గుండాలని మండిపడ్డారు. మంత్రి బొత్స హయాంలో గతంలో, ప్రస్తుతం ఎన్నో విద్యుత్ సబ్‌స్టేషన్‌లు తీసుకువచ్చారని, టీడీపీ హయాంలో ఒక్క సబ్‌స్టేషన్ అయినా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు.

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న శారద కర్మాగారం ప్రతినిధులు, ఎంపీపీ గోపెమ్మ

కొత్తవలస: పాతసుంకరపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కంటకాపల్లి సమీపంలో ఉన్న శారద మెటల్స్, ఎల్లాయిస్ కర్మాగారం సహకారంతో అదనపు భవన నిర్మాణానికి ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, ఆ కర్మాగార ప్రతినిధులు బుధవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి శారద కర్మాగారం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆ కర్మాగారం జనరల్ మేనేజర్ (సివిల్) కె.విజయ్‌కుమార్, డీజీఎం హెచ్.సన్యాసిరావు మాట్లాడుతూ సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ)లో భాగంగా సుమారు రూ.14 లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు.పీఏసీఎస్ అధ్యక్షుడే గొరపల్లి శివ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, ఎంపీటీసీ పి.లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెదిరెడ్ల సూరిబాబు, వెంకన్నపాత్రుడు, ఆదిరెడ్డి నాయుడు, పి.చెల్లయ్య పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యం సాకారం


మరుపల్లి సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామసచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని మరుపల్లి, ఎం.గుమడాం గ్రామాల్లో సచివాలయాల నూతన భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. జెడ్పీటీసీ గార తవుడు, ఎంపీపీ జ్ఞానదీపిక, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బూడి వెంకటరావు, స్థానిక సర్పంచ్ రామలక్ష్మి నాయకులు మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో రోగనిరోధక శక్తి


ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

బొండపల్లి: తల్లిపాలతో పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఎన్సీసీ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని నెలివాడ గ్రామంలో బిడ్డకు తల్లిపాల ఆవశ్యకతపై అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు బుధవారం అవగాహన కల్పించడంతో పాటు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఏడాది వయసు వచ్చే వరకు తప్పనిసరిగా తల్లి పాలు ఇవ్వాలని చెప్పారు. ఐసీడీఎస్ పీఓ ఉమాభారతి, సర్పంచ్ తాళ్లపూడి కీర్తి తదతరులు పాల్గొన్నారు.